సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 07, జనవరి 2025 పేజీలు - 8



# సిఎంకి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, మేజర్‌న్యూస్ : డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయి నుంచి నీటిని తీసుకోవడానికి మంత్రి వర్గం ఆమోదించిన సందర్భంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైద్రాబాద్ జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసి కృత్షతలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్. వారితో పాటు చందంపేట మాజీ ఎంపిపి గోవింద్ పాల్గొన్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖతో పాటు, అన్ని శాఖల అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దిష్టి సారించాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమ్మిళిత సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో 3 శాతం అనాథలకు రిజర్వేషన్ అమలు చేయడం లేదని తమ దృష్టికి వచ్చిందని ,అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళా ప్రాంగణం, మహిళా క్యాంటీన్ ఏర్పాటు, వైద్య, ఆరోగ్యశాఖ, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్వో అమరేందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డీవో వై.అశోక్ రెడ్డి ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కాగా ఈ సోమవారం (87) మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్పీ శరత్‌చంద్రపవార్



**నల్గొండ జిల్లా బ్యూరో**

సూర్య దినపత్రిక నూతన సంవత్సరం (2025) క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ నిరంతరం ప్రజా సమస్యలను అధికారుల, ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ పరిష్కారం మార్గాలని ఏజెండాగా పనిచేస్తూ సూర్యాపత్రిక ముందుకు సాగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక పత్రిక మిగతా 2లో



# ప్రజావాణికి 87 దరఖాస్తులు

## వనమహోత్సవ లక్ష్యాలను సాధించాలి

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ : ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 87 వినతులు స్వీకరించడం జరిగిందని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమన్నారు. వన మహోత్సవం 2025 కార్యక్రమానికి గాను జిల్లా వనమహోత్సవ సమన్వయ కమిటి సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాగల వర్షాకాలంలో శాఖల వారీగా ప్రభుత్వం నిర్ధేశిత ప్రణాళికలు ఇచ్చిందని 2025-26 సంవత్సరానికి గాను 59లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా నిర్ధేశించడం జరిగిందన్నారు. దీనిలో ముఖ్యంగా డిఆర్డీ 29లక్షలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెట్ 15లక్షల 50వేలు, వ్యవసాయ శాఖకు 4 లక్షలు, ఇరిగేషన్ శాఖకు రెండు లక్షల 50వేల మొత్తం 22 శాఖలకు గాను 59లక్షల మొక్కలు నాటడానికి లక్ష్యంగా నిర్ధేశించడం జరిగిందని శాఖల వారీగా వారి లక్ష్యాలను సాధించడానికి చర్యలు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇచ్చిన లక్ష్యాల ప్రకారం మొక్కలు నాటుట కొరకు శాఖల వారీగా ప్రాంతాలను స్ధలాలను గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. మిగతా 2లో

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పరిశీలన

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**



ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా సోమవారం తుది ఓటరు జాబితాను ప్రచురించినప్పటికి 18 సంవత్సరాలు నిండి ఓటరు నమోదుకు అర్హత ఉన్న వారందరినీ ఓటరుగా నమోదు చేయాలని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలిత్రాలు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయా దేవి అన్నారు. సోమవారం అమె నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నల్గొండ, సూర్యాపేట జిల్లాలో ఓటరు నమోదు అధికారులతో ఓటరు జాబితా లో ఈపి, జెండర్ రేషియోలు, తుది ఓటరు జాబితా ప్రచురణ పై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం అన్ని పోలింగ్ కేంద్రాలు, తహసిల్దార్ కార్యాలయాలు, ఆర్డిఓ కార్యాలయాలు,

# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భౌతిక కాయాన్నికి నివాళులు అర్పించిన కంచర్ల భూపాల్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నేడు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండ పట్టణ 8వ వార్డుకు చెందిన మన్నె రాములు మరణించడంతో వారి నివాసంలో భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియచేసారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కౌన్సిలర్ మారగోని గణేష్, మెరుగు గోపి, స్థానిక నాయకులు ఉపేందర్ యాదవ్, రాంరెడ్డి, మల్లేష్, కన్నెబోయిన సతీష్, నరేందర్ తదితరులు వెంట ఉన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్పి

(మొదటిపేజీ తరువాయి)

సూర్య దినపత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో దోసపాటి సత్యనారాయణ, నల్గొండ జిల్లా బ్యూరో మాధురి యాదగిరి, సబ్ ఎడిటర్ బుర్రి మల్లికార్జున్, మర్రిగూడ రిపోర్టర్ ప్రకాష్, అర్బన్ రిపోర్టర్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 87 దరఖాస్తులు

(మొదటిపేజీ తరువాయి)

గతంలో నాటిన మొక్కలు సంరక్షించుకోవాలన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తప్పక హెల్మెట్, సీటు బెల్టును పెట్టుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ కోరారు. రవాణాశాఖ అధికారులు రోడ్డు భద్రత పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈనెల 9వ తారీఖున నిర్వహించే మోటార్ సైకిల్ ర్యాలీని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తప్పకుండా పాల్గొనాలని అధికారులకు ఆదేశించారు. సోమవారం నుండి కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులందరూ తప్పకుండా హెల్మెట్ ధరించిన వాహనాలను మాత్రమే అనుమతించడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా అధికారులు తమ వాహనంలో ప్రయాణించినప్పుడు తప్పక సీటు బెల్టు వినియోగించాలని అలాగే వాహనంలో వెనుక కూర్చున్న వారు కూడా సీటు బెల్టు ధరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, డిఎఫ్ సతీష్ కుమార్, డిఆర్డీఏ పిడి వివి అప్పారావు, డిడబ్ల్యు నరసింహారావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి బిఎస్ లత, సిపిఓ ఎల్ కిషన్, డిఎంఅండ్‌హెచ్ఓ కోటాచలం, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీష్‌రెడ్డి, డిటిడిఓ శంకర్, డిఇఓ అశోక్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రెడ్డి, పశుసంవర్థక అధికారి డి శ్రీనివాసరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర శర్మ, జిల్లా పౌరసరఫరాల అధికారి డి రాజేశ్వర్, డిపిఓ నారాయణరెడ్డి, పిఆర్ఈఈ కె మాధవి, డిడిఐ ఈఓ భాను నాయక్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతుభరోసా నాటకం

## పంట పెట్టుబడి 15వేలు ఇచ్చే వరకు ఆందోళన చేపడతాం

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఎకరానికి 15వేల రూపాయలు ఇస్తామని 12వేలకు కుదించి రైతులను కాంగ్రెస్ నిలువునా వంచిస్తుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ అన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆందోళనలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం 15వేలు పంట పెట్టుబడి ఇచ్చే వరకు ఆందోళనలు చేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే సీఎం రేవంత్ రైతుబరోసా ప్రకటించారని విమర్శించారు. తెలంగాణ రైతాంగం 15వేల నుండి 12వేలకు తగ్గించడాన్ని క్షమించరాని ద్రోహమని అన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ చేతిలో మోసపోతున్నది రైతన్నలేనని, కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువైందని అన్నారు. నమ్మి ఓటేసిన పాపానికి మోసానికి పాల్పడిన కాంగ్రెస్‌ను రైతన్నలు పాతరేస్తారని అన్నారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకోలేని ఈ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తీరు రైతాంగానికి వ్యతిరేకమని, రైతులకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని చెప్పుకుంటూ ఎన్నికల హామీలను అమలు చేయకుండా కపటనీతిని ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు తూముల ఇంద్రసేనారావు, మండల



ఉపాధ్యక్షుడు కొండ జానకిరాములు, మాజీ సర్పంచులు బిట్టు నాగేశ్వరరావు, బిక్షం నాయక్, బాదె ధర్మయ్య, బిక్షం నాయక్, మామిడి పరంధాములు, దుర్గయ్య, గ్రామశాఖల అధ్యక్షులు జడ వీరయ్య, మీసాల లింగయ్య, వినోద్, యల్లంల జగన్, దాచేపల్లి సుధాకర్, దాసరి శ్రీను, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పథకాలు సాధించిన ఆలేరు విద్యార్థులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : జీడిమెట్ల సూరారం కాలనిలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్లో జరిగిన 1వ జాతీయ స్థాయి కుంగ్ ఫూ,కరాటే,టైక్వాండో ఛాంపియన్‌షిప్ లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు చెందిన విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు.స్పారింగ్ విభాగంలో సిహెచ్.సంజయ్,అవంతిక గోల్డ్ మెడల్ సాధించారు.కటాస్ విభాగంలో ఆదిత్య ,మణి తేజ్,సాజన్ కుమార్,శ్రీనిధి,సాయి గణేష్ బంగారు పతకాలు సాధించారు.తమకు కుంగ్ ఫూ నేర్పించి బంగారు పతకాలు తెచ్చే విధంగా ప్రోత్సహించిన మాస్టర్ డి.శ్రీను,గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అసోసియేషన్ నుండి వచ్చిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం పట్టణంలోని స్థానిక రంగా థియేటర్‌లో కోదాడ డివిజన్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఏపూరి సత్యరాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ సినిమాలకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమంలో ఎల్లవేళలా ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల అధ్యక్షులు బండ్ల దాసు, మునగాల అధ్యక్షులు నవీన్, కోదాడ ఉపాధ్యక్షులు జవ్వాజీ ప్రవీణ్ చౌదరి, సోమపొంగు గోపి, సాయి కిరణ్, శ్రీకాంత్ నరేష్ సట్టు సాయి వంశీ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, ఓటర్లు వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవచ్చని ఆమె తెలిపారు. ఒకవేళ ఓటరు జాబితాలో ఎవరి పేరైన లేనట్లయితే తిరిగి ఓటరు గా నమోదు చేసుకోవచ్చని, అంతేకాక 18 సంవత్సరాలు పూర్తయి ఓటరు నమోదుకు అర్హత కలిగి ఉండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఓటరు నమోదు అధికారులు మరోసారి ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లు పరిశీలించి తొలగించాలని, 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరు గా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా ఓటరు జాబితాలో జెండర్ రేషియో, ఈపి రేషియోలను రాష్ట్ర సరాసరితో సరిపోల్చి చూసారు. కాగా నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కలిపి మొత్తం 15 లక్షల 6236 మంది ఓటర్లు ఉండగా, అందులో 7 లక్షల 42,559 మంది పురుష ఓటర్లు, 7 లక్షల 63,550 మంది మహిళా ఓటర్లు ,127 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు .అలాగే 543 మంది సర్వీస్ ఓటర్లు ఉండగా, అందులో 518 మంది పురుష ఓటర్లు,25 మంది మహిళ సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు అధికారులు ఓటరు జాబితా పరిశీలకురాలుకి వివరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఓటరు జాబితా పరిశీలకురాలు,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయాదేవికి కలెక్టర్ కార్యాలయం వద్ద పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఓటరు నమోదు అధికారులు ఆర్డీవోలు, తదితరులు హాజరయ్యారు.

# డిండి ఎత్తిపోతాలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన కృషి హర్షనీయం



సంస్థాన్ నారాయణపురం, మేజర్‌న్యూస్ ః డిండి ప్రాజెక్టు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు ఎదుల రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవడం పట్ల మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి ఫలితంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్ణయంతో మునుగోడు నియోజకవర్గంలో తాగు, సాగునీటి సమస్యలు పరిష్కారమవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరు మాసాల క్రితం డిండిలో ఏర్పాటు చేసిన నీటి పారుదల సమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి వల్లనే ఈ ప్రాజెక్టును అంకురార్పణ దాల్చిందని డిండి ఎత్తిపోతల పథకానికి 1788 కోట్లతో ఎదుళ్ల రిజర్వాయర్ నుండి నీటిని తరలించే అలైన్మెంట్ రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించడం చారిత్రాత్మకమైన నిర్ణయమని అన్నారు. నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృషి ఫలితం ఐబి అధికారుల సహకారంతో ఈ ప్రాజెక్టు పూర్తయి ప్రజల రైతంగా చిరకాల కోరికలు నెరవేరుతాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుతో నల్లగోండ జిల్లాలో ఫ్లోరైడ్ పీడిత మునుగోడు నియోజకవర్గం ప్రజలకు మేలు జరుతుందని సాగు తాగునీటి వసతులు ఏర్పడతాయన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి ప్రజలకు, రైతంగానికి నీరు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సతీష్, గ్రామశాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రత్తుపల్లి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు చిలుకూరి శ్రీనివాస్, కురిమీద్ద గోపాల్, జక్కలి శ్రీశైలం, జక్కల యాదయ్య మహేశ్వరం విగ్నేశ్వర్, మందుగుల దానయ్య, సుర్కంటి జనార్ధన్ రెడ్డి, రాసమల్ల గాలయ్య, చిలువేరు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యాదవులందరూ ఐక్యమత్యంగా ముందుకు సాగాలి

## మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః యాదవులంతా ఐక్యమత్యంగా ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్‌లు అన్నారు. దురాజ్‌పల్లి పెద్దగట్టుపై యాదవ సంఘంతోపాటు ఉద్యోగ విద్యార్థి యువజన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. పెద్దగట్టు అభివృద్ధికై ఎంతో కృషి చేశామని ఇంకా మరింత అభివృద్ధి చెందాలన్నారు. యాదవులు తమ పిల్లలను ఉన్నత విద్య చదివించి ఉన్నత స్థితిలో ఉంచి యాదవ జాతికి సమాజంలో మంచి పేరు తేవాలని కోరారు. పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు మట్టపల్లి రామ్ యాదవ్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, కోశాధికారి వీరబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, హేమచంద్రపిళ్ళై యాదవ్, మర్యాద సైదులు యాదవ్, మహేష్ యాదవ్, తగుల జనార్ధన్, విద్యావంతుల వేదిక అధ్యక్షులు జటంగి వీరస్వామి యాదవ్, సుంకరబోయిన శ్రీనివాస్ యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, భయ్య నారాయణ, బడుగుల సైదులు, చలపతిరావు, బయ్యా మల్లికార్జున్, అల్లి నాగయ్య, శీలం సైదులు, బత్తుల దశరథ, పచ్చిపాల శ్రీనివాస్, వల్లపరు రమేష్, వెల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి పై రమేష్ బిధూడి చేసిన వ్యాఖ్యలను తగవు

## మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్



తిరుమలగిరి మేజర్ న్యూస్:-ఢిల్లి ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గాల్లో అన్ని రహదారులను ప్రియాంక గాంధి బుగ్గల్లా తీర్చి దిద్దుతాం అని బిజెపి నేత ప్రచార కార్యక్రమాల్లో వ్యాఖ్యనించారు.ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణలు చెప్పాలని తిరుమలగిరి మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బిజెపి నాయకులకు మహిళలను కించపరచడం అలవాటు గా మారిందని ఆయన విమర్శించారు.దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబ సభ్యుల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి రమేష్ బిధూడి పై చట్ట పరమైన చర్యలు తిసుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండ అతని పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ డిమాండ్ చేశారు.

# మన ఇసుక వాహనము వెబ్‌సైట్ ద్వారా ఇసుకను పొందాలి


## తహసిల్దార్ శ్రీనివాసరావు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మన ఇసుక వాహనం వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవడం ద్వారానే ఇసుకను పొందాలని మండల తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బిక్కమల్ల గ్రామంలో ఉన్న ఇసుక రీచ్ నుండి నమోదు చేసుకున్న ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు.మండల పరిధిలోని ప్రజలు స్థానిక నిర్మాణాలకు, ప్రభుత్వ అవసరాలకు, ఇసుక అవసరం ఉన్న వారందరూ మన ఇసుక వాహనము వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొని కావలసిన ట్రిప్పులను నమోదు చేసుకొని నిర్ణీత రుసుమును చెల్లించి ఇసుకను పొందవచ్చని సూచించారు. సరియైన అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్లను వాల్టా చట్టం ప్రకారం సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సాగర్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం

## ఆటోని ఢీకొన్న కారు.. ఇద్దరికీ తీవ్ర గాయాలు

## దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చింతపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్-నాగర్జునసాగర్ హైవే పైన దేవులతండా గ్రామ శివారులో మూలమలుపు వద్ద కురుమేడు గ్రామం వైపు వెళ్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న ఐ10 కారు డ్రైవర్ తన కారును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఢీ కొట్టినాడు. ఆటో డ్రైవర్ ఊరే శివ ఆటోలో ప్రయాణిస్తున్న బైకాని నరసింహ, బైకాని శివ మాడుగుల మండలం అందుగుల గ్రామానికి చెందినవారు వీరికి తీవ్ర గాయాలు అయినాయి. ఆటో డ్రైవర్ బాబాయ్ ఊరే కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై బి.యాదయ్య తెలిపారు.

# డ్రైవర్ల వేతనాలు తక్షణమే పెంచాలి

## మేకల శ్రీనివాసరావు



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హెచ్‌పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల యొక్క వేతనాలను తక్షణమే పెంచాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం హెచ్‌పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల ఏఐటియుసి అనుబంధం మొదటి రోజు సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యంపై ఉందని హితవు పలికారు. రెండు సంవత్సరాల కాలం పూర్తి అయినప్పటికి ఆరు నెలల అదనపు కాలమైన వారి యొక్క సమస్యలను పెడచెవిన పెట్టి వారి జీతభత్యాలను పెంచకుండా కాలయాపన చేయడం శోచనీయమని తక్షణమే యాజమాన్యం స్పందించి చర్చల ద్వారా వారి యొక్క జీతభత్యాలను పెంచి ఇతర సమస్యలను పరిష్కరించుటకు ప్రయత్నం చేయాలని యాజమాన్యాన్ని కోరారు. లేనిఎడల సమ్మెను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, హెచ్‌పిసిఎల్ ట్యాంక్ డ్రైవర్ల అధ్యక్షులు ఎస్‌కె బాబా, కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్స్ పాల్గొన్నారు.

# సైక్లింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన పైళ్ళ నరేందర్ రెడ్డి, ఝాన్సీ దంపతుల కుమార్తె చేరితారెడ్డి కీసరలో రాష్ట్రస్థాయిలో జరిగిన ఎస్జీఎఫ్ అండర్ 14 సైక్లింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు సోమవారం తెలిపారు.

# స్వయం ఉపాధి సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

## స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ద్వారా మహిళలు సత్తా చూపాలి

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఉత్తమ్





కోదాడ, మేజర్‌న్యూస్ : స్వయం ఉపాధి సంఘం మహిళా ఇందిరా శక్తి ద్వారా చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం అనంతగిరి మండల అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భాగంగా ముందు కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మం పురంలో ఇందిరా మహిళా శక్తి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హాలో క్లీన్ లిక్విడ్ ఇండస్ట్రీని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి సంఘాలకు తోడ్పాటిస్తుందని తెలిపారు. అనంతరం ద్వారకుంట గ్రామం నెమలిపురి కాలనిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నందు అదనపు తరగతి గదులను ప్రారంభించారు. తమ్మ రలో సిసిఆర్ నిధులు రూ 1.08 కోట్లతో తమ్మర నుండి బండపాలెం వరకు పంచాయతీరాజ్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మునగాల మండలం, కొక్కిరేణి గ్రామంలో క్యాన్సర్ వ్యాధి పై నిర్వహించిన అవగాహన సదస్సు సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే





తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ 12 లక్షల రూపాయలతో వ్యయంతో కూడిన అంగన్వాడి భవనానికి సోమవారం శంకుస్థాపన నిర్వహించినారు. తదనంతరం సంగం నుండి నూతనకల్ వరకు సిఆర్ఆర్ 12 కోట్ల రూపాయల నిధులతో కూడిన బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ అన్నారం గ్రామంలో ఇప్పటివరకు 40 లక్షల నిధులతో కూడిన అభివృద్ధి పనులను నిర్వహించడం జరిగిందని, వచ్చే నాలుగు సంవత్సరాలలో ఇంకా 60 లక్షల రూపాయల నిధులతో కూడిన అభివృద్ధి పనులను నిర్వహించనున్నట్లు తెలిపినారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఇప్పటివరకు ఈ ఒక్క సంవత్సరంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు దాదాపు 1300 కోట్ల రూపాయల నిధులను తీసుకుని రావడం జరిగిందని అన్నారు. తుంగతుర్తి మండల ప్రజలు ఏ విధంగా అత్యధిక మెజార్టీతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినారో అదేవిధంగా అభివృద్ధిలో తుంగతుర్తి మండలం ముందంజలో ఉండే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు. అందువలన ప్రజలు నేను చేసే అభివృద్ధి పనులకు సహకరిస్తూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందే విధంగా చూడాలని కోరినారు. కార్యక్రమములో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తాజా మాజీ సర్పంచ్ మిట్ట గడుపుల అనుకు, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, ఝాన్సీ, గౌతమ్ రెడ్డి, కలకట్ల మల్లేష్, మారగాని వెంకటయ్య, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా.

# ఐఎన్టీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సామకూర రాజయ్య



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చౌటుప్పల మండల తంగడపల్లికి చెందిన సామకూర రాజయ్యను ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి నియమించారు. ఈ నియామక పత్రాన్ని ఐఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోయ రామచంద్రం చేతుల మీదుగా సామకుర రాజయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా సామకూర రాజయ్య మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డికి, జాతీయ ప్రధాన కార్యదర్శి ఎర్రగాని నాగన్న గౌడ్‌కి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సుడిగు జీవన్ రెడ్డికి, వారి ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కె బడేసాబ్, మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్, మండల ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

# గాయపడ్డ కానిస్టేబుల్‌ను పరామర్శించిన చింతకుంట్ల



కోదాడ, మేజర్‌న్యూస్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడి హైదరాబాదులో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అనంతగిరి హెడ్ కానిస్టేబుల్ కందిబండ శీనుని సోమవారం టిపిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట ఎలకా నరేందర్ రెడ్డి, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

# గుర్రంపోడ్‌లో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏఎస్పీ మౌనిక

## సీసీ కెమరాలతో ప్రజలకు భద్రత



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాలతో ప్రజలకు భద్రత ఏర్పడుతుందని దేవరకొండ ఏఎస్పీ మౌనిక ఐపీఎస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో దాతలు, పోలీసు శాఖ సంయుక్తంగా లక్షన్నర వ్యయంతో ఏర్పాటు చేసిన 11 సీసీ కెమరాలను ఆమె ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. సీసీ కెమరాల భయమే నేరాలను నిరోధిస్తుందని, నేరాలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడం సులభమవుతుందని అన్నారు. ఆర్థిక స్థోమత గల వారు తమ ఇళ్లకు, దుకాణాలకు రక్షణగా సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యాక్రమంలో సీఐ ధనుంజయ గౌడ్, ఎస్ఐ పసుపులేటి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## కాంగ్రెస్ రైతన్నలను దగా చేసింది

## గరిడేపల్లిలో బీఆర్ఎస్ నాయకుల నిరసన



గరిడేపల్లి, మేజర్న్యూస్ : గరిడేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, రైతు భరోసా నిరసన కార్యక్రమం చేపట్టి, రైతు భరోసా ఎకరానికి 15000/- ఇవ్వాలని మాయమాటలతో అధికారంలోకి వచ్చి కట్టు కథల, కహానీల కాంగ్రెస్ పార్టీ రైతు భరోసాపై మాట తప్పి రైతులను దగా చేసిందని గరిడేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్ విమర్శించారు. ఈ మేరకు సోమవారం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్ధానం చేసి నేడు మాట తప్పారన్నారు. రైతులకు ఏడాదికి రూ. 15000 ఇస్తామని మ్యానిఫెస్టోలో చేర్చి ఇప్పుడు రూ.12000 వేలకు పరిమితం చేయడం రైతులను వంచించడమేనన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏడాదిపాటు కాలయాపన చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కొర్రీలు, కోతలు పెడుతున్నారని ఆరోపించారు. రైతు భరోసాకు కోత పెట్టి ప్రతి రైతన్నకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుండె కోతను మిగిల్చిందన్నారు. మాట తప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడెం వెంకట్ రెడ్డి, సర్వారం పిఏసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఒక్కవంతుల పార్ధసారథి, మాజీ సర్పంచ్ బానోత్ వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి రామ్ సైదులు, ఉపాధ్యక్షులు పెండెం వెంకట రాములు, సర్వారం మాజీ సర్పంచ్ కర్ణాటి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ నకరికంటి ప్రసాద్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పంగ వీరస్వామి, మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ, ఎంపీటీసీ మేకల స్రవంతి శోభన్ బాబు, ఎంపీటీసీ కడియం చిన్న వెంక రెడ్డి, కడప ఇస్సాక్, బెక్కం విజయ్ కుమార్, నట్టే పెద్ద సత్యనారాయణ, కుక్కునూరు గోవర్ధన్, షేక్ దస్తగిరి, బచ్చలకూరి శ్రీను, ధరావత్ నారాయణ, బాలుడు రవికుమార్, గుండెపంగు శీను, చెవ్వ అనిల్ బూడిగ లాజర్, మచ్చ హుస్సేను పెండెం వినోద్ కుమార్,మాజీ పిఏసిఎస్ చైర్మన్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు

# అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి ద్రోహం చేసింది

## నాగులవంచ తిరుపతిరావు



గుర్రంపోడ్, మేజర్న్యూస్ : రైతుబంధును కుదిస్తూ తెలంగాణ రైతాంగానికి ద్రోహం తలపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలో నిరసన పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు మాట్లాడుతూ తెలంగాణలో రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆ రోజు కేసీఆర్ రైతు బాంధవుడుగా నిలిస్తే ఈరోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కోతలు పెడుతూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచన చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. అనంతరం రైతుబంధు 15000 ఇస్తామని నాడు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు రైతుల్ని మోసం చేస్తూ 12000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ రైతుల్ని మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల పై అవగాహన అవసరం

## న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు

## మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి సురేష్




కోదాడ, మేజర్న్యూస్ : మెప్మా విభాగంలో పనిచేస్తున్న మహిళలు పట్టణంలో అట్టడుగునా ఉండే పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని మండలా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బందితో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు, పిల్లల్ని పనిలో పెట్టుకోవడం, వరకట్న వేధింపులు, గృహహింస వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. పేదలకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ఆర్.కె.మూర్తి, కమిషనర్ రమాదేవి న్యాయవాదులు గట్ల నరసింహారావు, అక్కిరాజు యశ్వంత్,అబ్దుల్ రహీం, ఉయ్యాల నరసయ్య, చలం, బండారు రమేష్ బాబు, మంద వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పలు పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరికలు



చౌటుప్పల్, మేజర్న్యూస్ : చౌటుప్పల్ మండలంలోని ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన నాయకులు పిసాటి బాల్ రెడ్డి, ఊదరి జంగయ్య, ఊదరి సోమయ్య గుడ్డేటి యాదయ్యలు కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల మండల అధ్యక్షులు బోయ దేవేందర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి,మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంత బుచ్చిరెడ్డి, రామకృష్ణారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# గాంధీ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



చౌటుప్పల్, మేజర్న్యూస్ : చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలోని చిన్నకొండూరు నందుగల గాంధీ పార్క్ అభివృద్ధి పనులను చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ పార్క్ సుందరీకరణకు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చర్యలు చేపట్టిందని అన్నారు. సాయంత్రం వేళ పట్టణ ప్రజలు సేద తీరేందుకు పచ్చని పైరు మొక్కలతో ఆహ్లాదంగా ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించిన అధికారులకు తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, స్థానిక కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, ప్రభాకర్ రావు, కె. వి.బి కృష్ణారావు, ప్రభాకర్ రెడ్డి,ఉజ్జిని మంజుల తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను వెంటనే పరిశీలించాలి

## జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి, మేజర్న్యూస్ : వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి స్వీకరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 48 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 35, జిల్లా పంచాయతీ శాఖ 6, హౌసింగ్ 3,మున్సిపాలిటీ, రోడ్లు, భవనాలు ఎక్సైజ్, పరిశ్రమలు ఒక్కొకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, వివిధ శాఖల జిల్లా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సూర్య


# సివిల్ సప్లై కార్మికులు కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా

## పల్లా దేవేందర్ రెడ్డి, ఏఐటీయూసీ కార్యదర్శి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సివిల్ సప్లై హమాలి కార్మికుల పెరిగిన హమాలి రేట్ల జీఓ విడుదల చేసేదాకా పోరాటమాపే ప్రసక్తి లేదని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. నేడు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సివిల్ సప్లై కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో పాల్గొన్న దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అమాలి రేట్ల పెరుగుదల విషయంలో సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్య వైఖరి ఆలంబిస్తున్నారని ఆరోపించారు అక్టోబర్లో అగ్రిమెంట్ జరిగినప్పటికీ జీవ విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలి రేట్లు పెరగడం లేదని అయినప్పటికీ సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు ఇస్తానన్న రేట్ల ప్రకారమే చేస్తామని అంగీకరించామని అన్నారు. ఒప్పుకున్న రేట్ల జీవో కూడా విడుదల చేయకుండా ఎందుకు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ప్రశ్నించారు అగ్రిమెంట్ కాలపరిమితి ముగిసి సంవత్సరం దాటిన ఇంకా రేపు మాపు అంటూ కాలం గడుపుతున్నారని ఆరోపించారు. 26 రూపాయల నుంచి 29 రూపాయలకు పెరిగిన హమాలి రేట్లు వెంటనే అమలు చేయాలని సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న ఏరియర్స్ బకాయిలు మొత్తం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమస్యకు పరిష్కారం ఆలోచించకుండా బెదిరింపులకు పాల్పడుతూ పోలీస్ శాఖను అడ్డం పెట్టుకొని పనులు చేయించాలని చూడడం విచారకరమని అన్నారు. అమాలి కార్మికులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని సొంత గోదాంలో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్మికులు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ధర్నా చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హామాలిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోనకొండ వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు శ్రీనివాస్, భద్రయ్య, ఆంజనేయులు, నాగరాజు, వెంకటయ్య, లింగయ్య లింగస్వామి జానయ్య మహేష్ నాగయ్య కృష్ణయ్య పూల శ్రీను రఘు చంటి, ధర్మ సత్యం, లక్ష్మయ్య, అశోక్, అంజి, లింగం తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** సివిల్ సప్లయి హమాలీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం




తగదని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ అన్నారు. సోమవారం పెంచిన కూలి రెట్ల జి.ఓను విడుదల చేయాలని (ఏఐటీయూసీ )ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా 6వ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న హమాలీలు మరియు స్వీపర్లు తరలి వచ్చి ర్యాలీ, ధర్నా నిర్వహించడం జరిగింది. కొద్ది సేపు కలెక్టర్ వద్ద ఘర్షణ వాతావరణం నెలకొంది.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వీర రెడ్డికి సివిల్ సప్లయి డి.ఎం జగదీష్ కుమార్ గార్లకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాములు మరియు ఇమ్రాన్ మాట్లాడుతూ 4.10.2024 నాడు సివిల్ సప్లయి కమిషనర్ గారు కార్మికులతో ఒప్పుకున్న ప్రకారం జీవో అమలు చేయక పోవడం శోచనీయం అన్నారు. పెరిగిన రెట్ల జీవో అమలు చేయకపోవడం వెనుక ఉన్న మతలబు కార్మికులకు అర్థం కావడం లేదన్నరు. రాష్ట్ర ప్రజలకు, విద్యార్థులకు, అంగన్వాడీ సెంటర్లకు, స్కూల్ పిల్లలకు జరుగుతున్న ఇబ్బందులకు కారణం కమిష నర్ అన్నారు. ఒప్పుకున్న రెట్ల ఒప్పంద జీవో 3 నెలలు ఐనా అమలు చెకపోవడం ఏంటని మండిపడ్డారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలతో సహా ఒప్పంద జీవోను అమలు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించి కార్మికులకు 10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించకపోతే సమ్మె కొనసాగుతుందని వారు తెలియచేశారు.గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న ఏరియార్స్‌తో సహా మొత్తం డబ్బులు విడుదల చేయాలని ఆయన కోరారు అగ్రిమెంట్ కాలపరిమితి ముగిసి సంవత్సరం దాటిన నేటి కూడా కొత్త రేట్లు అమలు చేయకపోవడం విచార కరమన్నారు. ప్రజలకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే జీవో విడుదల చేసి సమ్మె విరమింప చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గొరిగే నర్సింహా, నాయకులు ఉట్కూరి నర్సింహా, బత్తుల సత్యం, గౌరవంతుల శ్రీనివాస్, పురుగుల రవి, బోదుల యాదయ్య, ముదిగొండ బస్వయ్య, చొప్పరి సత్తయ్య, శంకరయ్య, పిన్నం జగన్, ముడుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య, పరశురాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట :** పెరిగిన సివిల్ సప్లై హమాలీరేట్ల జిఓను విడుదల చేయడంలో రాష్ట్ర




ప్రభుత్వం విఫలమైందని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు విమర్శించారు. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్ల జిఓను వెంటనే విడుదల చేసి పెరిగిన వేతనాలు ఇవ్వాలని జనవరి 1 నుండి నిరవధిక సమ్మెలో భాగంగా ఆరవ రోజైన సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రేట్ల జిఓలు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచుటకు అంగీకరించి జి.ఓ విడుదల చేసి ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి రేట్ల సవరణ చేస్తూ ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ చిత్తశుద్ధితో హమాలీ కార్మికుల శ్రమను గుర్తించి హమాలీరేట్లు పెంచటం జరుగుతుంది. గత ఒప్పందం ప్రకారం 01.01.2024 నుండి కొత్త రేట్ల ఒప్పందం తేది. 04.10.2024న జరిగిన అమలు జరగాలి ఉందన్నారు. కాని రాష్ట్ర ప్రభుత్వం ఆ జిఓను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. కార్మికుల ఓపిక నశించిపోతే జరిగే పరిణామాలకు మా బాధ్యతకాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీరేట్లు పెంచాలన్నారు. హమాలీ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలన్నారు. ఈ సమ్మెలో సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బొంకూరి శ్యామ్‌సుందర్, ఎల్లయ్య, పొలంపల్లి కొండలు, గౌరీ నాయుడు, జక్కుల మల్లయ్య, సైదా, టి శ్రీనివాస్, మీరా, లక్ష్మణ్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వివోఏ సంఘం కమిటీ ఎన్నిక

మునుగోడు, మేజర్‌న్యూస్ ః మునుగోడు మండలం ఐకెపి వివోఏ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మండలంలోని సింగారం గ్రామానికి చెందిన పిట్టల రఘు మరియు రత్తిపల్లి గ్రామానికి చెందిన కొంపల్లి సుజాతలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రావిగూడెం గ్రామానికి చెందిన శివరాత్రి వెంకన్న ఉపాధ్యక్షుడిగా సహాయ కార్యదర్శిగా బేరి నర్సింహ్మా, కోశాధికారిగా వేమిరెడ్డి ధనమ్మలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలలోకి తీసుకువెళ్ళడంలో వీవోఏ పాత్ర కీలకం అన్నారు. వివోఏ సమస్యల మీద ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు కమిటీ సభ్యులకు మండల వ్యాప్తంగా పలువురు అభినందలు తెలిపారు.





# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## విద్యార్థి దశ చాలా కీలకం

## ట్రాఫిక్ ఎస్సై సాయిరాం విద్యార్థులకు దిశా నిర్దేశం



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్సై సాయిరామ్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం సాయంత్రం సూర్యాపేటలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు రోడ్డుభద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను సరిగా పాటించకపోవడం వల్లె తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఆదశలోనే విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఉన్నత స్థాయిలకు ఎదిగినప్పుడే అందరూ గౌరవిస్తారని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వాహన చోదకులు డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లలో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. చలికాలంలో మంచు అధికం కారణంగా ఓవర్‌టెక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జివి విద్యాసాగర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చంప్లా, పిఈటి రేహమతుల్లా, హెల్త్ సూపర్‌వైజర్ జానీపాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు అన్నారు. మండల పరిధిలోని అనంతారంలో మంజూరైన సిసి రోడ్లకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు లేనిపోని గందరగోళాన్ని సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. సూర్యాపేట కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల సైదిరెడ్డి, శివ నాయక్, మల్గిరెడ్డి సంజీవరెడ్డి, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, సామ సురేందర్ రెడ్డి, బోడ పరుశురాములు, మామిడి మైసయ్య, మామిడి శ్రీనివాస్, మామిడి సైదులు, మామిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 50 ఏళ్ల నుంచి నెరవేరని కల నేడు సహకారమైన శుభ తరుణం

## - మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 50 ఏళ్ల నుండి నెరవేరుని కల నేడు నెరవేరిందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మార్కండేయ గుడి నుండి వలిగొండ రోడ్డు వరకు సోమవారం బీటీ రోడ్డు నిర్మాణ పనులను చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ల నుంచి నెరవేరేని కల నేడు సహకారమైన శుభ తరుణమని కొనియాడారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రధాన సమస్య పరిష్కారమైందని తెలిపారు. ఈ రోడ్డు ప్రధాన కూడలిగా లింకు రోడ్డు లింగారెడ్డిగూడెం, తాళ్ల సింగారం, లింగోజిగూడెం వెళ్లే ప్రధాన రహదారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బొడిగె అరుణ బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి గోషిక రవి, నరసింహ, ముత్యాల హనుమంత్ రెడ్డి, చెరుకు లింగస్వామి, చిలువేరు శ్రీశైలం, గుర్రం వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# హెల్మెట్ పెట్టుకో.. ప్రాణాన్ని కాపాడుకో



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సదస్సుకు చౌటుప్పల్ ట్రాఫిక్ సబ్ ఇన్స్‌పెక్టర్ యాదయ్య హాజరై మాట్లాడుతూ సగటు వయసు లేని వారు వాహనం నడపరాదని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అన్నారు. రహదారిపై తప్పు దోవలో వాహనం నడపకూడదని తెలిపారు. విద్యార్థుల పుట్టినరోజులను పురస్కరించుకొని వాళ్ల తల్లిదండ్రులకు బహుమతిగా హెల్మెట్ అందజేయాలని కోరారు. కారు నడుపుతున్న సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరి ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్‌ఏఎస్ఐ వై.రాంరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ డి.జైపాల్ రెడ్డి, కానిస్టేబుల్ వెంకటేష్, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కె.వి.బి కృష్ణారావు, డైరెక్టర్, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడే 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మండల పరిధిలోని దేవలమ్మ నాగారం నందుగల స్వయంభు శ్రీ దశావతార సహిత శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ ఆది మహావిష్ణు దేవస్థానం 9వ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆదివారం దేవస్థాన కమిటీ అధ్యక్షులు వరకాంతం జంగారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణలో ఉన్న ఏకైక ఆది మహావిష్ణు దేవాలయమని తెలిపారు. ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశిని పురస్కరిం చుకొని స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలు నాలుగు రోజులు నిర్వహిస్తారన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేస్తారని అన్నారు. ఈసారి జరగబోయే బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా రష్మేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా హెల్త్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యక్షులు బొమ్మ బిక్షం, ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్, కోశాధికారి కొయ్యగూర బాబు దేవస్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన

## పోలీసు కళాబృందంతో, గంజాయి డ్రగ్స్ సైబర్ నేరాల పై ప్రదర్శన



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గరిడేపల్లి ఎస్ఐ నరేష్ మండలంలోని గడ్డిపల్లి మోడల్ సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందుల పై, రోడ్డు ప్రమాదాల పై పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ నరేష్ మాట్లాడుతు జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల పై, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కా పై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓట్పి వివరాలు ఇతరులకు తెలపవద్దు, మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. అతి వేగంగా ప్రయాణించవద్దని గంజాయి మత్తుమందులకు లిసంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగరాజు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ నరసయ్య, కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో నూతనోత్సాహంతో పనిచేయాలి

## సీపీ సుధీర్ బాబు



భువనగిరి, మేజర్‌న్యూస్ : 2025 నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఆధ్వర్యంలో రాచకొండ డిసిపిలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్ పెక్టర్లు, మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది తదితరులతో నూతన సంవత్సర వేడు కలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్. మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషిచేసినప్పటికీ తగినంత గుర్తింపు లభించని సందర్భాలు కూడా ఉంటాయని, అయినా మన బాధ్య తలను అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు. అధికారులు మరియు సిబ్బం ది వివిధ రకాల సమస్యలతో న్యాయం కోసం స్టేషన్‌కు వచ్చే బాధితులతో సహాను భూతితో వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా వినాలని, స్నేహపూర్వ కంగా వ్యవహరించాలని సూచించారు. ఉన్నతాధికారులు మరియు క్షేత్రస్థాయి సిబ్బంది నూతన క్రిమినల్ చట్టాలను గురించిన సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండా లని, నూతన చట్టాల అమలులో ఎదురవుతున్న అవరోధాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమిష్టిగా పని చేయాలని దానితోపాటు ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఉద్యోగ బాధ్యతలను, ఉన్నతాధికారులు అప్పగించిన విధులను క్రమ శిక్షణతో నిర్వర్తించాలని సూచించారు. అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఎప్పటి కప్పుడు తమ కిందిస్థాయి అధికారులు, సిబ్బందికి మార్గ నిర్దేశనం చేస్తూ క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేలా నాయ కత్వం వహించాలని కమిషనర్ సూచించారు. రాచకొండ పరిధిలోని అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది సమిష్టి కృషితోనే గరిష్ట శిక్షా రేటు సాధించగలిగామని, ప్రతి సంవత్సరం నేర నిరూపణ శాతం విషయంలో రాచకొండ కమిషనరేట్ అగ్రభాగాన నిలుస్తుండడం మంచి విషయం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో త్వరలోనే స్థానిక సంస్థలకు, పంచాయతీలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటినుండే తమ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురుకాకుండా ముందస్తు భద్రతా చర్యలు ఇతర జాగ్రత్త చర్యలు మొదలుపెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ డిసిపిలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్‌పెక్టర్లు, మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

***అంబర్ పేట పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నూతన సంవత్సర వేడుకలు***

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అంబర్‌పేట ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్స్‌లో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకలలో కమిషనర్ సుధీర్ బాబు స్వయంగా పాల్గొని అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాచకొండ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో సివిల్, ట్రాఫిక్, క్రైం వంటి ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో ఘర్షణల నివారణలో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. ఈ నూతన సంవత్సరంలో కూడా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ రాచకొండ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు.

# రోడ్డు ప్రమాదాలు నీవారించేందుకు చర్యలు

## తుర్కపల్లి ఎస్ఐ మొహమ్మద్ తక్కుయేద్దిన్




తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రధాన రహదారులలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తుర్కపల్లి ఎస్ఐ మహమ్మద్ తక్కుయేద్దీన్ ప్రమాదాలు జరిగే చోట ప్రమాద బోడు సూచికలు, స్టిక్కర్లు ప్రాణహిత చేవెళ్ల కెనాల్ రోడ్డు మార్గంలో బుల్లర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వీటి ఏర్పాటు వల్ల వాహనాల వేగాన్ని నియంత్రించుట తోపాటు వాహన ప్రమాదాల నివారణకు ఉపయోగపడతాయని తెలిపినారు. అదేవిధంగా వాహనదారులు తమ వాహనాలను అధికంగా అతివేగంగా నడుపుతున్నారని ప్రమాదాలు జరిగే చోట ప్రమాద స్థలాలను గుర్తించి మెల్లగా నడిపి ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి ట్రాఫిక్ సిబ్బంది తోపాటు రోడ్డు సేఫ్టీ అథారిటీ సభ్యుడు సమ్మయ్యలు పాల్గొన్నారు.

# తారక రామా కాంప్లెక్స్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నిక



హాలియా, మేజర్‌న్యూస్ : సోమవారం తారకరామా కాంప్లెక్స్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. రిజిస్ట్రేషన్ నెంబర్ 690/2024 ప్రకారం కాంప్లెక్స్ నిర్వహణ కొరకు ఈ కమిటీ పని చేస్తుంది. ఈ కమిటీ మూడు సంవత్సరాలు మాత్రమే కాల పరిమితి ఉంటుంది. అప్పటివరకు లావాదేవీలు అమ్మకం కొనడం కిరాయిలు రిపేర్లు ఏ పనైనా ఈ కమిటీని సంప్రదించాలని అధ్యక్షులు బచ్చు సతీష్ తెలిపారు. ఈ క్రింది విధంగా కమిటీని ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులు రావిరాల నరసయ్య, మంచుకొండ వెంకటేశ్వర్లు. సలహాదారులు కొండూరు వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, అధ్యక్షులు బచ్చు సతీష్, ఉపాధ్యక్షులు బూడిద గోవిందు, సముద్రాల అరవింద్, ప్రధాన కార్యదర్శి వరకాల రఘు. సెక్రెటరీ శ్రీనివాస్, గార్లపాటి మహేష్, కోశాధికారి చిలకల కాషాయా. ఆర్గనైజేషన్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్, శివలోకం. ఈ కమిటీని హర్షద్వనాలతో చప్పట్లతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

### సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డేలో

## పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

*నల్గొండ జిల్లా బ్యూరో*



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## షాదిఖానా చైర్మన్‌ను సన్మానించిన చిక్క నరసింహా



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలోని ఎలిమినేటి మాధవరెడ్డి షాది ఖానా చైర్మన్గా కరీం ఎన్నిక పట్ల హర్షం వ్యక్తపరుస్తూ మాజీ ఎంపీపీ చిక్క నరసింహా వారికిచిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోచిక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యాదాద్రిలో కురుమ సంఘం ముంబై వారికి 200 గజాల స్థలాన్ని కేటాయిస్తాం

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బాంద్రాలోని బుద్ధ విహార్‌లో జరిగిన కురుమ సంఘం ముంబై క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొని ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రంలో నల్గొండ జిల్లా గౌర్రె కాపరుల సంఘం ఉపాధ్యక్షుడు మంగ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రే జహంగీర్. పాల్గొన్న ముంబైలో నివాసం ఉంటున్న కురుమలు ఇతర కులాల వారు కురుమ సంఘం ముంబై వారికి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద 200 గజాల స్థలాన్ని ఇవ్వనున్నట్లు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ముంబైలోని బాంద్రాలో కురుమ సంఘం ముంబై 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇక్కడ నివాసం ఉంటున్న వారంతా ఆలేరు జనగామ పరిసర ప్రాంతాల వారని వారికి ముంబైకి వచ్చిపోయేందుకు గాను రైలును భువనగిరి, ఆలేరు, జనగామ రైల్వే స్టేషన్లలో ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారని వారి కోరిక మేరకు రైల్వే మంత్రితో మాట్లాడి ఆయా రైల్వేస్టేషన్లో ముంబై రైలు నిలిచేలా చర్యలు తీసుకుంటానని హామీని ఇచ్చారు. అదే విధంగా ఇక్కడ నివాసం ఉంటున్న వారి సమస్యలను బాంద్రా స్థానిక ఎమ్మెల్యే తో పాటు ప్రభుత్వంతో మాట్లాడి అవసరమైన అన్ని పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రధానంగా ముంబై నగరంలో కురుమ కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని ఆయా కుల దృవీకరణ పత్రాలు మంజూరయ్యేలా చర్చిస్తాను అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏ విధమైన సహాయ సహకారాలు అవసరమైన తగిన విధంగా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. తన విజయం ప్రతి ఒక్కరిదని ముంబైలో నివాసం ఉండే ప్రతి ఒక్కరూ నా విజయం కోసం పాటుపడ్డారని ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తాను ముంబైలో నివసించే అన్ని ప్రాంతాలలో పర్యటించి వారి యొక్క బాధకాలను తెలుసుకొని మహారాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తానని తెలిపారు. నల్గొండ జిల్లా గౌర్రె కాపరుల సహకార సంఘం ఉపాధ్యక్షులు మంగ సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రే జహంగీర్లు మాట్లాడుతూ కుర్మ సంఘం ముంబై శాఖ వారు ప్రత్యేకంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో చేపట్టడం సంతోషకరం అన్నారు. ఎమ్మెల్సీ అనిల్ పరాబ్ మాట్లాడుతూ ముంబై నగరంలో నివాసముండే కురుమలకు పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని, అదేవిధంగా కురుమ సంఘం కార్యాలయానికి స్థలాన్ని అందించేందుకు ప్రభుత్వంతో మాట్లాడతానని హామీని ఇచ్చారు. బాంద్రా ఈస్ట్ ఎమ్మెల్యే వరుణ్ సందేశాయి మాట్లాడుతూ కురుమ సంఘం ముంబై క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవానికి విచ్చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కురుమలతో పాటు అన్ని కులస్తులు తెలుగు వారు విచ్చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గౌర్రె కాపరుల సహకార సంఘం ఉపాధ్యక్షులు మంగ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రే జహంగీర్, కురుమ సంఘం ముంబై గౌరవ అధ్యక్షులు పుప్పాల సత్తయ్య, జట్ట కృష్ణ, కుండే చంద్రయ్య, జూకంటి రామ్ చందర్, అధ్యక్షుడు గవ్వల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఐల చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి మోటెసిద్దులు, కోశాధికారి కంచర్ల గణేష్, సలహాదారులు మలగ వెంకటేష్, గాదరి మల్లేష్, పుప్పాల చిన్న సత్తయ్య, నోముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### తిరుపతి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి యాదగిరిగుట్ట దేవస్థానం నుండి

# వేతనం ఇవ్వడం సరైనది కాదు

### బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో పట్టణ బిజెపి అధ్యక్షులు కర్రే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి దేవాలయాల అభివృద్ధికి రూపాయి కేటాయించక పోగా దేవాలయాల సొమ్ము దర్జాగా తింటుంది. మొన్నటికి మొన్న సీఎం మీటింగ్ కోసం వేములవాడ నుండి రెండు కోట్ల రూపాయలు వసూలు చేసి సీఎం భోజనం ఖర్చులు కట్టినారు. ఇప్పుడు తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానంలో లైసెన్ ఆఫీసర్గా ఒక ఔట్సోర్సింగ్ వ్యక్తిని నియమించి అతనికి నెలకు లక్ష రూపాయల జీతం దేవస్థానం నుండి కట్టాలని జీవో రిలీజ్ చేసినారు. ఎండోమెంట్ కమిషనర్ దేవస్థానం ఈవో కి ఆ యొక్క జీవో కాపీని పంపించడం జరిగింది. గతంలో ఈ లైసెన్ ఆఫీసర్‌కి రాష్ట్ర ప్రభుత్వం నుండి జీతభత్యాలు చెల్లించేది కానీ ఇప్పుడు వచ్చేటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం దేవాల యం నుండి చెల్లించాలని దీనిని పూర్తిగా ఖండిస్తున్నాం ఎందుకంటే మీ ఎమ్మెల్యే ఎంపీలకు సపర్యాలు చేసే వ్యక్తికి మా యొక్క దేవాలయ ఆదా యం నుండి ఆ యొక్క ఖర్చు చెల్లించాలని తీవ్రమైన చర్య దీనిని పూర్తిగా ఖండిస్తున్నాం యాదాద్రి పరిధిలోని ఏవైతే దత్తత తీసుకున్న దేవాలయాలు ఉన్నాయో వాటిని అభివృద్ధి చేయండి, మా మండలంలో ఉన్నటువంటి వివిధ చిన్న దేవాలయాలకు ధూప దీప నైవేద్యాల కోసం ఖర్చు పెట్టండి. అంతేకానీ ఈ విధంగా దుబారా చేయడం అనేది సమంజసం కాదు ఇప్పటికైనా ఎండోమెంట్ మినిస్టర్ ఎండోమెంట్ కమిషనర్ ఈ జీవని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్టేట్ సెల్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శీను, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, ఉపాధ్యక్షులు బంధరపు మల్లేష్ గౌడ్, పట్టణ ఓబిసి అధ్యక్షులు మందోజి నరేష్, సీనియర్ నాయకులు బెలిదే అశోక్, లెంకలపల్లి శ్రీనివాస్, మిట్ట వీరేష్, వాల్మీకి, అజయ్, ఆలేటి కర్ణ, సుధా గాని శివ, వంగ శ్రీకాంత్ తదిదారులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి భజన పోటీలలో చతుర్ధ స్థానం

# శ్రీ భావనా ఋషి కళానికేతన్ భజన మండలి కైవసం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పోచంపల్లి మండల కేంద్రంలోని శ్రీ పాండురంగ స్వామి భక్త భజన మండలి ఆధ్వర్యంలో శనివారం ఆదివారం భజన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి 46 భక్త భజన మండలిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గరికపాటి నరసింహా రావు పాల్గొని మాట్లాడారు. దీనిలో చౌటుప్పల మండల కేంద్రానికి చెందిన శ్రీ భావనా ఋషి కళానికేతన్ భజన భక్తమండలి పోటీలలో చతుర్ధ స్థానం కైవసం చేసుకున్నారు. విజేతలకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నగదు బహుమతులు అందజేశారు. భజన పోటీల్లో పాల్గొన్నవారు వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు శ్రీరాములు, గోశిక బిక్షపతి బడుగు బాలరాజు బడుగు సావిత్రి, పోలోజు రాజు, గంజి మార్కండేయులు,పోలోజు వెంకటాచారి,సింహాచలం, గోశిక బాలనర్సింహా, హరికుమార్, శంకరయ్య వినోద, గంజి వెంకటేశ్వర్లు బడుగు బిక్షపతి సత్యనారాయణ, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక లోకానికి దిక్సూచి దాసరి సోమయ్య : కంచర్ల



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మాజీ ఉప సర్పంచ్ దాసరి సోమయ్య కార్మిక లోకానికి దిక్సూచని ఆయన మృతి తీరని లోటని బీ.ఆర్.ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి అన్నారు. సోమవారం దాసరి సోమయ్య మృతదేహంపై పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాపీ కూలీగా, మేస్త్రీగా, సి.పి.ఐ అనుబంధ ప్రజానాట్య మండలి కళాకారుడిగా, తదుపరి రాజకీయాలకనుగుణంగా మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి ప్రధాన అనుచరుడిగా, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులుగా, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని బీ.ఆర్ ఎస్ పార్టీ అనుబంధ కార్మిక విభాగం జిల్లా నాయకులుగా, మోత్కూరులో పెద్దమ్మ తల్లి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులుగా, మోత్కూరులో లేబర్ అడ్డ ఏర్పాటు నిర్మాతగా బలమైన బీసీ నేత గా ఎదిగిన దాసరి సోమయ్య మరణం విషాదకరమని, ఆయన మృతి బీసీ లకు, ముదిరాజ్ లోకానికి, బీ.ఆర్.ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. బిఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్,జంగా శ్రీను, నాయకులు పురుగుల రమేష్, దండ్ల కళ్యాణ్, నల్ల ప్రభాకర్, కనుకు రాజు, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మన్నె భీమయ్య, కోమటి మత్స్య గిరి, సి.పి.ఐ నాయకులు జంగ నర్సయ్య, పుల్కరం మల్లేశ్ తదితరులు దాసరి సోమయ్యకు నివాళులు అర్పించారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్థానిక 9వ వార్డ్ సర్దార్ కాలనీ లో దాదాపు 21.50000/- లక్షలు రూపాయలుతో నిర్మాణం చేపట్టిన పనులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వార్డ్ ఇంచార్జి కూర వెంకటేష్ పనులు పరిశీలించడం



జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పట్టణ అభివృద్ధి కృషి చేస్తున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి గారికి వార్డ్ ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో రోజులు నుండి పెండింగ్ పనులు ఎమ్మెల్యే కృషి తు చక చక సగడం సంతోషకరం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఈరాపాక నర్సింహా, సలాద్దీన్, దర్గాయి హరి ప్రసాద్. మంగ ప్రవీణ్, కొల్లోరి రాజు, నర్సింగ్ రావు, సాయి కుమార్, రమేష్, గోపాల్, శ్రీనివాస్, సురేష్, రాజు, విజయ్ కుమార్, బెండ శ్రీకాంత్, మజర్, కల్యా నాగరాజు, హీరకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పేరిట దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఎన్నికలలో వచ్చిన హామీని నెరవేర్చకుండా రైతు భరోసా పేరిట రైతులను రేవంత్ సర్కార్ దగా చేస్తుందని, టిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. సోమవారం బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్స్ చౌరస్తాలో కండువాలు వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,.. రైతులకు ప్రతి ఏటా 15 వేలు రైతు భరోసా ఇస్తామని ఏడాది పాటు ఊరించి చివరికి 12 వేలు ఇస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాయ మాటలు చెప్పి రైతుల ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చాక మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు అందరూ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఎకరానికి 15 వేల రూపాయలు చొప్పున రైతు భరోసా అమలు చేసే వరకు తెలంగాణ రైతుల పక్షాన ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్, భువనగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కొలుపుల అమరేందర్,పాండు, నయీమ్, వెంకటేశం, తాడూరు బిక్షపతి మాజీ కౌన్సిలర్, మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్‌కు ఘన సన్మానం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియామకమైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బషీర్‌ను కోదాడ పండ్ల వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నో ఏళ్లుగా సేవకుడిగా పనిచేస్తున్నానని తనపై నమ్మకంతో పదవి ఇచ్చినా మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా పేదలకు తన శక్తి వంచన లేకుండా సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బషీర్‌ను పలువురు అభినందిస్తూ శాలువాలు, పూల బొకేలు అందజేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పండ్ల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ షమీ, యూనియన్ సభ్యులు బాబా, ఇస్మాయిల్, సుభాని, సలీం, రవి, సలీమా, జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎల్ న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయాలి

## కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్

కోదాడ, మేజర్‌న్యూస్ : నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి భవ్య బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కే మూర్తి, ఐఏఎల్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ గట్ల నరసింహారావు తో కలిసి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐఏఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఏఎల్ న్యాయవాదుల సంక్షేమానికి కృషియాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ కోదాడ అధ్యక్షులు అబ్దుల్ రహీం,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గట్ల నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ కోడారు వెంకటేశ్వరరావు, సెక్రటరీ వెంకటాచలం ఆవుల మల్లికార్జున్ మల్లికార్జున్ బెల్లంకొండ గోవర్ధన్ దొడ్డ శ్రీధర్ సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, సిలివేరు వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు కార్మికులు సోమవారం మున్సిపల్ కమిషనర్ రమాదేవిను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. పురపాలక సంఘంలో గత చాలా సంవత్సరాలుగా చాలీ, చాలని వేతనాలతో పనిచేస్తున్నామని పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగక దుర్భరమైన జీవితం గడుపుతున్నామని తెలిపారు. ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న పీఎఫ్ బకాయిలను జమ చేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొమ్ము. నాగేశ్వరరావు,కార్యదర్శి కుడుముల. గోపి, నాగరాజు, సురేష్, ధనమ్మ, లింగమ్మ, నాగమణి, కమలమ్మ,సుంకర నాగరాజు, దాసు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# మాచినపల్లి ఐకెపి కొనుగోలు కేంద్రంలో రైతుల మోసగింపు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మాచినపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకెపి సెంటర్)లో అధిక తూకాలు వేయడంతో పాటు, తూకం వేసిన ధాన్యానికి ఎలాంటి రసీదులు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని గ్రామానికి చెందిన రైతులు మండల తహసిల్దార్ శ్రీనివాసరావుకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పనిచేసి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రానికి వస్తే కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ధాన్యాన్ని అధిక తూకం వేసి రైతులను మోసం చేస్తున్నారని, 40 కేజీల 700 తూకం వేయాల్సి ఉండగా,41కేజీ 800 నుండి 42 కేజీలు 43 కేజీల వరకు తూకం వేస్తూ రికార్డులలో మాత్రం 41 కేజీలు తూకం వేస్తున్నట్లు నమోదు చేస్తున్నారని, తూకం వేసిన బస్తాలు ఎన్ని, అయిన బిల్లు ఎంత అనే వివరాలను రైతులకు తెలియపరచడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మాకు న్యాయం జరిగేలా చూడాలని తహసిల్దార్‌ను కోరారు. తహసిల్దార్ శ్రీనివాసరావు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రంలో జరిగిన అవకతవకలను పరిశీలించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బోర వెంకన్న, వీరగంగులు, గంగయ్య, కొమురయ్య, నరసయ్య, శ్రీను, మల్లయ్య తదితరులు ఉన్నారు.

